## అమెరికాలో విమాన ప్రమాదం..

# ఇద్దరు భారత సోదరుల మృతి

వాషింగ్టన్: అమెరికాలో విమానంకుప్పకూలిన దుర్ఘటనలో భారత్‌కు చెందిన ఇద్దరు సోదరులు దుర్మరణంచెందారు. మృతులను కార్తీక్ కలైసెల్వన్(22), ప్రతీక్ కలైసెల్వన్(19)గా గుర్తించారు. చనిపోయిన వారిలో పైలెట్ శిక్షకుడైన ఓ అమెరికా జాతీయుడు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. టెక్సాస్ రాష్ట్రం ఆర్లింగ్టన్‌లోని స్కైమేట్స్ ఫ్లైట్ కళాశాలలో కార్తీక్ విమాన శిక్షకుడిగావ్యవహరిస్తున్నారు. చెన్నైలో దంతవిద్య అభ్యసిస్తున్న ప్రతీక్ తన సోదరుడిని కలుసుకునేందుకు ఇటీవలే అమెరికా వచ్చారు. స్థానిక కాలమానం ప్రకారం మంగళవారం అర్ధరాత్రి తోలార్ ప్రాంత సమీపంలో విహరిస్తుండగా విమానం కూలిపోయింది. ప్రతీక్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. మృతదేహాలను స్వదేశానికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు భారత అమెరికా ఫ్రెండిషిప్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ తోటకూర తెలిపారు.